H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# CPI(M) - CPI

**శ్రీముఖేష్ కుమార్ మీనా గారికి,** **విజయవాడ,**
చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, (సి.ఈ.వో) **04 నవంబర్, 2022.**
అమరావతి.

> **ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు ప్రక్రియ మధ్యలో నెల్లూరు, అనంతపురం డి.ఇ.వో.లను అర్థంతరంగా చేసిన బదిలీని తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ ఈ రోజు సిపిఐ(యం)–సిపిఐ తరపున చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్‌ని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ విషయమై స్పష్టతకోసం కేంద్ర ఎన్నికల కమీషన్‌కి లేఖ వ్రాశామని, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ తెలియజేశారు. ఆ వివరాలను ప్రచురణార్థం/ ప్రసారార్థం విడుదల చేస్తున్నాం. – జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం : శాసనమండలి ఎన్నికల ఓటర్ల నమోదు– నెల్లూరు, అనంతపురం డియివోల ఆకస్మిక బదిలీ రద్దుకు, అక్రమాల నివారణకు విజ్ఞప్తి.**

**: ఎంప్లాయిమెంట్ సర్వే పేరిట గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియలో గ్రామ/ వార్డు వలంటీర్ల వినియోగం.**

**సూచిక : 1. GO.RT.No.194, విద్యాశాఖ, తేది : 03.11.2022.**

**2. No.37/LC/2022-ERS, dt.20.10.2022, కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు.**

**ఆర్యా!**

ప్రస్తుతం రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో జరుగుతున్న అయిదు ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదు ప్రక్రియ దాదాపు తుది ఘట్టానికి చేరుకొంటుంది. ఈ మాసం 7వ తేదీతో ముగియనుంది.

ఈ కీలక సందర్భంలో పరిపాలన కారణాల సాకుతో విద్యాశాఖ ఆకస్మికంగా నెల్లూరు, అనంతపురం డియివోలను బదిలీచేసింది. అడ్డగోలుగా, ఏ అర్హతలేని ప్రైవేటు ఉపాధ్యాయులను ఓటర్లుగా నమోదు చేసేందుకు నిరాకరించినందున వీరిద్దరిపై బదిలీలవేటు పడింది. మిగిలిన అధికారులకు ఇదొక హెచ్చరికగానుంది.

డియివోలు ప్రైవేటు ఉపాధ్యాయుల సర్వీసు సర్టిఫికేటును ధృవీకరించాల్సిన అధికార్లు. వీరికి సంబంధించిన అన్నిరకాల రికార్డులు వీరి ఆధీనంలో వుంటాయి. వీరిని అర్ధాంతరంగా బదిలీ చెయ్యడం ఉపాధ్యాయ ఓటర్ల నమోదుపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది.

కేంద్ర ఎన్నికల కమిషన్ పై సూచికలోని ఉత్తర్వులో ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా తయారీలో భాగస్వాములైన అధికార్లను బదిలీలపై నిషేధం విధిస్తూ ఆదేశించింది. వారందరు ఎన్నికల కమిషన్ పరిధిలోకి వస్తారని వారి బదిలీ తప్పనిసరి అయితే తమ నుంచి అనుమతి పొందాలని కూడా తెలియజేసింది. ఈ ఉత్తర్వులను కూడా బేఖాతరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం డియివోలను బదిలీలు చేసింది.

కావున తక్షణం నెల్లూరు, అనంతపురం డియివోల బదిలీలను రద్దుచేసి, ఉపాధ్యాయ ఓటర్ల నమోదు ప్రక్రియ ఏ అక్రమాలకు తావులేని రీతిలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

ఓటర్ల నమోదు ప్రక్రియలో గ్రామ/ వార్డు సచివాలయ సిబ్బందిని వినయోగించరాదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిగా తమరు గతంలోనే ఉత్తర్వులు జారీ చేసియున్నారు. అయితే, ఆ ఉత్తర్వులను బైపాస్ చేస్తూ 'ఎంప్లాయిమెంట్ సర్వే' పేరుతో వలంటీర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి, ఆపై గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేస్తున్నారు. ఈ ప్రక్రియను 'ఫీల్డ్ ఆపరేట్ వింగ్' ద్వారా నిర్వహిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాలో వెల్లడైన ఈ వ్యవహారం రాష్ట్రమంతటా కొనసాగుతోంది. ఇటువంటివి కొనసాగకుండా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

అభివందనములతో...

S/d-

| | | |
|---|---|---|
| **(వి.శ్రీనివాసరావు)** | **(జల్లి విల్సన్)** | **(వై.వెంకటేశ్వరరావు)** |
| సిపిఐ (యం) | మాజీ ఎమ్మెల్సీ, | సిపిఐ(యం) |
| రాష్ట్ర కార్యదర్శి | సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు | రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు |